
# సినిమాకు తీసుకెళ్ళరూ!

కప్పగంతుల మల్లికార్జునరావు

"ఏమండీ. కాపురానికొచ్చాక ఒక్క సినిమాకైనా తీసుకెళ్ళలేదు యివాళైనా సర్దాగా సినిమాకు తీసుకెళ్ళరూ? ప్లీజ్...." భార్య అలా అడుగుతుంటే సుధాకర్‌కు గుండెలో దేవినట్లయింది.

లలిత అతని జీవితంలో ప్రవేశించి మూడు నెలలయింది. పుట్టి పెరిగింది పల్లెటూరు కానటం వల్ల బస్తీ జీవితంపట్ల భ్రమలు పెంచుకోటం



అకస్మాత్తుగా ఎత్తైన క్యూగోడమీద అనేక ఆకారాలు కన్పించాయి. సుధాకర్‌కు అతనిముందున్న కుర్రాడి వద్యకి దూకసాగేయి. వెనక నుంచి హాహాకారాలు చెలరేగేయి. ఆ కుర్రాడు విశ్వరూపందాల్చి బలంగా సుధాకర్‌ని వెనక్కి నెట్టేడు. పోలీస్....పోలీస్ అని పిలిచాడు

సహజం. చదివింది పదోతరగతి వరకే అయినా నవలలు చదివి దాంపత్యజీవితంపట్ల ఎన్నెన్నో కలలుగన్నది. దానికి తగట్టు చదువుకొన్నవాడు, అందగాడు, పైగా బస్తీమనిషి అయిన సుధాకర్ భర్తగా లభించాడు. అంతా తన అదృష్టమేననుకుంది. కాపురానికి కొంతకాలం ఆగమన్నా ఆగకుండ రెక్కలు కట్టుకొని అతని వెంట ఎగిరి వచ్చేసింది.

వచ్చినరోజే భర్త తనను సినిమాకు తీసుకెళ్తాడనుకొంది. షికారు తిప్పుతాడనుకొంది. కానీ సుధాకర్ ఆ వూసే ఎత్తలేదు.

ఆమె మెల్లగా ఆ యింటి పరిస్థితుల్ని గ్రహించింది.

ఎన్నో ఆశలు పెట్టుకొని, సాధారణ కుటుంబీకి అయిన కేశవయ్య, అష్టకష్టాలు పడి కొడుక్కి తన తాహతుకుమించిన చదువులు చెప్పించాడు. సుధాకర్ చదువులో ప్రతిభావంతుడే. కానీ వుద్యోగం సంపాదించటానికి ప్రతిభ వొక్కటే చాలుతుందా? ఆ మార్కులెన్ని ముఖ్యం, రిజర్వేషన్లు!

తండ్రిని ఆదుకోవాల్సిన కొడుకు కుటుంబానికి బరువయ్యాడు. ఆ సంసారానికి బందీ అయ్యాడు. ఆ సంసారం దరిద్రం చేతుల్లో బందీ!

అయినా ఆడపిల్లల తండ్రులు అతనికోసం ఎగబడ్డారు. కేశవయ్య కొడుకును పెళ్ళి మార్కెట్‌లో పెట్టేడు.

"నాకు నేనే బరువు. నా నెత్తికి మరో బరువు కూడానా?"

"నీకు పెళ్ళి కావాల్సిన చెల్లెలుందిగా. నీ చదువుకోసం నేను చేసిన అప్పుబరువుంది. ఆ రెండు బరువులు దించుకోవాలంటే యీ బరువు మోయక తప్పదుగా?"

మౌనంగా అమ్ముడుపోయాడు సుధాకర్.

లా ఆ సంసారానికి, సుధాకర్‌కి తను బరువై వచ్చింది. యిక తన సర్దాల నేం తీర్చగలడు భర్త?

లలిత ఆ యింటి పరిస్థితుల్ని, భర్త స్థితిని సానుభూతితో అర్థం చేసుకొంది. అన్ని సర్దాలను చంపుకొంది. కానీ భర్తతో కల్సి సినిమా చూడాలన్న కోరిక ఎంత చిన్నది? ఎంత చవక కోరిక? ఏ రోజు కూలీ డబ్బుల్తో ఆ రోజు బ్రతికేవారు కూడా, ఆదివారం వస్తే చాలు, భార్యాపిల్లల్తో సినిమా చూస్తారే? అలాంటి సింపుల్ కోరికను తనెందుకు చంపుకోవాలి?

"ఏమండీ సినిమాకు తీసుకెళ్ళరూ?"

నెలతిర్యాక ధైర్యంచేసి అడిగింది ఆ తరువాత మూడు- నాలుగుసార్లు అడిగింది. ప్రతిసారి ఏదో వంక పెట్టి తప్పించుకుంటున్నాడే కాని ఆ స్వల్ప కోరికను తీర్చ లేదు. ఎంత అన్యాయం? జీవితంలో ఎంత దగా?

లలిత మనసులో అణగివున్న బాధ తన్నుకొచ్చింది ఎన్నాళ్ళుగానో మూసి పెట్టివుంచిన మాట కాస్తా అనేసింది.

"ఎందుకండీ ప్రతిసారి ఏదో వారుకు చెప్తారు! డబ్బులు మీ దగ్గరలేవు మీ నాన్నగారిని అడగలేరు నా దగ్గర వున్నాయండీ యిదిగో డబ్బు రెండు టిక్కెట్లు కొనుక్కురండి సరాగా సినిమాకెళ్దాం

స్వతహాగా అభిమానధనుడు సుధాకర్ భార్య మాటల్తో తల కొట్టేసినట్లు బాధపడ్డాడు ఆవేశం పొంగుకొచ్చింది హీరోలానవ్వేడు.

"అంటే, డబ్బులేక నిన్ను యిన్నాళ్ళనీ సినిమాకు తీసుకెళ్ళ లేదనుకుంటున్నావా? నో.




ఎంత నిరుద్యోగినయినా నన్ను మరీ అంత తక్కువగా అంచనా వెయ్యటం దారుణం లలితా రేపు తప్పక తీసుకెళ్తాగా? డబ్బు నీ దగ్గరే వుంచు—"

* * *

భార్యతో సినిమాకెళ్ళాలంటే ఎంత లేదన్నా పది రూపాయలన్నా కావాలి హెచ్చు చదువు చదవటంవల్ల హైక్లాస్ టిక్కెట్టు తప్పదు నిరుద్యోగిలా, కాళ్ళరిగేటట్లు మైళ్ళకు మైళ్ళు నడిచినా, భార్యతో సినిమాకెళ్ళేటపుడు వోసారి సర్దాగా నడిపించినా మరోసారి 'సర్దా'కోసమే రిక్షా ఎక్కక తప్పదు మధ్యతరగతి లాంఛనం అది!

హైక్లాస్ టిక్కెట్ల వాళ్ళు ఇంటర్వెల్‌లో భార్యలకోసం జీడిపప్పు పొట్లాలు కొంటారు గోల్డ్‌స్పాట్ యిప్పిస్తారు తాను ఎంత నిరుద్యోగి అయినా కనీసం వో ఐస్ స్లో, యిప్పించి వో పాప్‌కార్న్ పొట్లాం అన్నా పెట్టకపోతే బాగుంటుందా? ఆ ఆడజీవి ఆత్మ అశాంతితో కొట్టుకులాడదూ?

కాలేజీరోజులలో పది రూపాయలు అప్పిచ్చే మిత్రులు చాలామంది వుండేవారు సుధాకర్‌కి కానీ పెళ్ళయ్యాక స్నేహాలూ జమా ఖర్చులుగా రూపాంతరం చెందేయే। అప్పు అడిగి లేదనిపించుకోటం ఎంత అగౌరవం?

అమ్మటానికి పుస్తకాలు వున్నాయి కానీ రెండుగంటల చీప్ తృప్తికోసం—విజ్ఞానవిధులైన గ్రంథాలను. కిలోల లెక్కన అమ్మేయటం ఎంత ట్రాజడీ? యిన్ని మానసిక బాధల్లోనూ తనకు తృప్తినిచ్చేది ఆ పుస్తకాలేనే? వాటిని అమ్మేసుకోటమా। ఛీ....

"ఒరేయ్ అన్నయ్యా యీవారంలో ఎవరో పెళ్ళిచూపులకొస్తారట నీ చేతుల్తో నాకురెండు గాజులు కొనుక్కొచ్చిపెట్టు యిదిగో నేను కూడబెట్టుకున్న డబ్బు అయిదు రూపాయలు

చెల్లెలు చేతిలో పెట్టిపోయిన అయిదు రూపాయలు చూస్తుంటే సుధాకర్ ఆలోచనలు మారేయి

ఒక రూపాయి సంపాదించటం కష్టం ఆ వొక్క రూపాయి సంపాదించేక దానితో పది-వంద-వెయ్యి-లక్ష-సంపాదించటంతేలికట యిది వో ఆర్థిక సూత్రం. మరి యీ అయిదును పదిరూపాయలుగా- అయిదు పసే పది పదిహేను రూపాయలుగా ఎలా మార్చటం? అదీ రేపు సాయంకాలం లోగా। పెట్టుబడి అయిదుకు నష్టంరాని పద్ధతిలో సంపాదించాలి. ఎలా? ఎలా? ఎలా

లైబ్రరీకిపోయి పేపర్లో వాంటెడ్ కాలమ్స్ చూస్తుంటే ఆరోజు విడుదలైన సినిమా ప్రకటన సుధాకర్ కళ్ళబడింది

సినిమా రిలీజ్ అయినరోజు టిక్కెట్లు వెల బ్లేకులో మూడింతలు నాలుగింతలు పలుకుతుందని సుధాకర్ విన్నాడు కొందరు నిరుద్యోగులు దాన్ని వృత్తిగా చేసుకొన్న కథలూ తెలుసు కానీ... ఛీ.... ఛీ....!!

జీవితంలో అన్నిరంగాల్లోనూ చీకటే। బ్లేక్!

చీకటిని తను కౌగిలించుకోడు. కానీ యీ వొక్కసారికీ.... తప్పదుగా?

అతను పక్కనున్న వాని టైమ్ అడిగేడు. సరిగా మేట్నీ టైం। వెళ్ళేసరికి ఆ క్యూ అయిపోతుంది సాయంత్రం ఆట క్యూలో తనే మొదటివాడు మొదటి టిక్కెట్టు తనదే!

సుధాకర్ సినిమాహాలు దగ్గరికి చేరేసరికి మేట్నీ ఆరంభమయింది.

బుకింగ్ కౌంటర్లు ఖాళీగావున్నాయి తానే ప్రథముడిననుకొంటూ క్యూలోకి ప్రవేశించి కౌంటర్ దగ్గరికెళ్ళాడు చిత్రం। అప్పటికే అక్కడ వో ప్రేక్షకుడున్నాడు।


ఆ ప్రేక్షకుడిని చూడగానే తాను పొరపాటున హైక్లాస్ కౌంటరనుకొని నేలక్లాసు కౌంటర్లోకి ప్రవేశించానేమోనన్న అనుమానం కలిగిందతనికి। కౌంటరుపైనవున్న బోర్డు చూచాడు హైక్లాసు కౌంటరే.

మరి ఆ ప్రేక్షకుడు నేలక్లాస్ వాడులాగున్నాడు పదేళ్ళ కుర్రాడు చినిగిన నిక్కరు. చొక్కా. మాసిన తల.... మోకాళ్ళలో ముఖం పెట్టుకొని జోగుతున్నాడు

"ఏయ్ యిది నేలక్లాసుకాదు హైక్లాస్ టిక్కెట్టిచ్చేచోటు. లే.... లే"

"నేను హైక్లాస్‌టిక్కెట్టుకోసమే కూర్చున్నా లేవయ్యా"

ఆ కుర్రాడు మోకాళ్ళపైనుంచి తలఎత్తకుండానే చిరాగ్గా అన్నాడు



పతి!

"ఆయన ఇంట్లో లేరండి" అంది కమల.

"చలపతి రాగానే గజపతిగారబ్బాయి జగపతి వచ్చాడు. సీతాపతితో కలిసి. లక్ష్మీపతి గారి అల్లుడు రఘుపతి ఇంటికి వెళ్ళాడని చెప్పండి...." అన్నాడు జగపతి సింపుల్‌గా.

—జె సాయివిద్యాసాగర్ [హైద్రాబాద్]

ఏం చిత్రం? తిండికి లేనివాళ్ళుకూడా హైక్లాసు టిక్కెట్లకు ఎగబడబట్టే బ్లాక్‌లో కూడా టిక్కెట్టు దొరకటంలేదు। ...కానీతాను చేస్తున్నదేమిటి?


అతను రెండో ప్రేక్షకుడిగా స్తిమితపడి క్యూలో నిల్చున్నాడు.

ఆ క్యూపై పైన అచ్ఛాదనలేదు ఎండ మాడుస్తోంది చమట కారుతోంది అయినా సుధాకర్ అలాగే చాలాసేపు నిల్చున్నాడు. ఆతర్వాత ఆ కుర్రాడి పక్కన మట్టిలో కుర్చున్నాడు చిన్న కునుకు తీసేడుకూడా।

అయినా తాను మధ్యతరమానాలకిపోయి యిలా నిల్చోటమేమిటి పోనీ కష్టపడ్డా ఫలితం దక్కుతుందా తనుకొన్న టిక్కెట్టు వెల బాకులో రెండింతలకో మూడింతలకో అమ్ముడుపోతుందా సినిమా అంతబాగుంటుందా? సినిమా బాగుండకపోతే డిమేండు వుండదు డిమేండు లేకపోతే ధర పలకదు. సందేహాలు

ఆ క్షణంలో ఆ సినిమా బాగుందోలేదో తెల్సుకోవాలన్న ఆతృత పెరిగింది ఆ అవకాశం లేక సినిమా బాగుండాలని మనసులో కోరుకొన్నాడు

క్రమంగా వెలుగుతగ్గింది. చీకటి కమ్ముకోసాగింది. క్యూ పెరిగిపోయింది క్యూవే బయట యింకా పెద్ద క్యూ ఏర్పడ్డట్టుగావుంది గణగౌణధ్వనిగా వుంది. మ్యాట్నీ వదిలినట్లు బెల్ కొట్టేరు క్యూవేలో గుట్టిసరం వెలిగింది. క్యూలో తోపుడు ఆరంభమయింది.





## రీసెర్చి ?

"అంబర్ పేటలో ఇల్లు కట్టుకోవడం పొరపాటైపోయింది. వెధవ దోమలు చంపుకుతింటున్నాయి. అసలు దోమ అనేదిలేకుండా రీసెర్చిచేస్తాను" అన్నాడు కోపంగా సైంటిస్ట్ సుధీర్.

"సరేలెండి. మిమ్మల్ని రీసెర్చికూడా చేయనిస్తాయా ఈ పాడుదోమలు...." అంది సుచిత్ర

—జె. సాయివిద్యాసాగర్ (హైద్రాబాద్)

"సినిమా ఎలావుంటది?" వెనకవున్న వ్యక్తిని అడిగేడు సుధాకర్.

"ఎలాగుంటే ఏమండీ? సూపర్ హీరో వున్నాడుగా? శతదినోత్సవంతప్పదు వెర్రి జనం! టిక్కట్లకోసం ఎలా తోసుకొంటున్నారో చూడండి"

ముందున్న జనం వెనకనున్న జనాన్ని చూచి అలా అనుకొంటారు మరి వెనక వున్న జనం ముందున్న జనాన్ని గూర్చి ఏమనుకొంటుంటారో?

అకస్మాత్తుగా ఎత్తైన క్యూగోడపైద అనేక ఆకారాలు కన్పించాయి సుధాకర్ కు అతని ముందున్న కుర్రాడి మెడ్యకి దూకసాగేయి వెనకనుండి హాహాకారాలు చెలరేగేయి. ఆ కుర్రాడు విశ్వరూపం దాల్చి బలంగా సుధాకర్ ని వెనక్కి నెట్టేడు

"బ్లాక్ వాళ్ళు .... బ్లాక్ వాళ్ళు గోడదూకుతున్నారు పోలీస్ పోలీస్—" సుధాకర్ వెనుకవాళ్ళు అతడిని ముందుకు తోసేరు వెనక్కి జరగకుండ నొక్కిపెట్టేరు ముందర దూకినవారు అతడిని బలవంతంగా వెనక్కి నెటసాగేరు అతను యిద్దరిమధ్య నలిగిపోతున్నాడు. వూపిరాడటంలేదు ఎవడో గోడపై నుంచి అతని భుజంమీదికిదూకి అతడిని కాలితో వొక్కతోపు తోసి ముందుకు దూకేడు ఆ దెబ్బకు సుధాకర్ బంతిలా వెనక్కి వెళ్ళేడు క్యూ వెనక్కి జరిగక తప్పలేదు సుధాకర్ కు దిమ్మతిరిగిపోయింది అక్కడినుంచి తప్పించుకొని బయటపడాలనిపించింది కాని ఎలా?

పద్మవ్యూహంలో యిరుక్కొన్న అభిమన్యుడయ్యాడు!

బుకింగ్ కౌంటరు దగ్గరికి వో లావుపాటి శాల్తీ వచ్చినిల్చుంది సుధాకర్ కళ్ళముందు. అతనిముందు దూకిన వాళ్ళందరికి కొత్తలకొద్దీ టిక్కెట్లు ఆ పెద్దమనిషి దగ్గరవుండి యిప్పించాడు. క్యూలో ముందు తోపిడి తగ్గింది ముందున్నవాళ్ళు చాలామంది వెళ్ళిపోయారు వెనుక తోపిడికి సుధాకర్ బుకింగ్ కౌంటరు దగ్గరికి చేరేడు

అతని చేతిలోకి టిక్కెటు వచ్చిపడింది అంతే కౌంటరు మూయబడింది హౌస్ఫుల్ అన్న బోర్డు కౌంటరుకు అడ్డంగా పెట్టేడు లావుపాటి శాల్తి

.... .... ....

జనం తోపిడికి పైనుంచి క్రిందికి దూకిన వాళ్ళ పాదతాడనాలతో కలిగిన షాక్ నుంచి సుధాకర్ అప్పుడే కోలుకొన్నాడు కానీ తనకు టిక్కెట్టు యివ్వగానే బుకింగ్ క్లోజ్ అయిందన్న వాస్తవం కలిగచేసిన షాక్ నుంచి అతను అంతసులభంగా కోలుకోలేకపోయాడు!

సినిమా టిక్కెట్లకు బ్లాక్ వుంటుందని అతనికి తెల్సు కానీ యింత దారుణమా" బ్లాక్ లో కాకుండా అమ్మిన టిక్కెట్టు వొక్కటేనేమో. టి అది తనది సిజానికి ఆ టికెట్ను తాను కొన్నది బ్లాక్ లో అమ్మి డబ్బుచేసుకోటానికేగా టిక్కెట్లన్నీ బ్లాక్ లో తిరిగి అమ్మటానికి అమ్మేయటం ఎంత అన్యాయం?

యింత అన్యాయం కళ్ళముందు జరుగుతుంటే జనం చూస్తూ ఎలావూరుకోగలుగుతున్నారు మేనేజ్ మెంట్ మీద బ్లాక్ మార్కెట్ల మీద వొక్కుమ్మడిగా తిరుగుబాటుచేయవద్దూ?

ప్రేక్షకులెవరూ అలా చేయలేదు కాగా బ్లాక్ మార్కెట్ లో టికెట్లు కొనటానికి తనుకొంటున్నారు టిక్కెట్టు వెలకన్నా అయిదువంతులు ఎక్కువయిచ్చి కొనేస్తున్నారు సుధాకర్ కళ్ళముందే హైక్లాస్ కి బ్లాక్ లో కూడా టిక్కెట్లు అయిపోయాయి ఆ కొన్నవాళ్ళ దగ్గర వున్న డబ్బంతా నల్లధనమేమో? బ్లాక్ బ్లాక్ బ్లాక్!


యిదంతా చూస్తున్న వో యువకుడికి కడుపు మండింది ఆ లావుపాటి శాల్తిని బ్లాక్ లో టిక్కెట్లు అమ్మేవనిలిపేడు క్షణంలో బ్లాక్ లో టిక్కెట్లు అమ్మినవాళ్ళు అతనిపై దాడిచేసేరు నానాదుర్భాషలాడేరు చెయ్యి చేసుకొన్నారు ఆ కుర్రాడు సామాన్యుడా? శపథాలుచేస్తూ వెళ్ళిపోయాడు

సుధాకర్ కి అప్పుడు కర్తవ్యం కర్తవ్యం గుర్తుకొచ్చేయి ఎవరికో టికెట్ అమ్మజూచేడు బేరం కుదిరింది. అతనిచేతిలో. పెట్టుబడికి అయిదురెట్ల డబ్బు పడబోతున్నది. ఆ డబ్బుతో భార్యతో రెండు సినిమాలు హాయిగా కాలుమీద కాలు వేసుకొని చూడవచ్చు

అవినీతిమార్గంలో డబ్బు ఎంత సులభంగా సంపాదించవచ్చో అతనికి అర్థం అయింది ఉద్యోగం లేకపోతేనేం? ఎదిరూపాయల పెట్టుబడితో రోజుకు యాభై సంపాదించుకోవచ్చు ఆ యాభైతో అయిదొందలు ...పదొందలు.... వేలు... లక్షలు .. రూపాయితో లక్ష సంపాదించవచ్చునన్న అర్థిక సూత్రం వెనుకనున్న రహస్యం యిదేనా?!

"యితడెవడో బ్లాక్ లో టికెట్ అమ్ముతున్నాడు పట్టుకోండి యిడుగో. రెడ్ హేండెడ్ గా పట్టుకొన్నాను

## మార్చాలి



వో ముఠా సుధాకర్‌ని చుట్టుముట్టింది. అందులో ముఖాలన్నీ క్యూలో అతనిముందు జొరబడి టిక్కెట్లుకొని బ్లాక్‌లో అమ్మిన నల్ల ముఖాలే!

"ఒక్క టిక్కెట్టివ్వండి"

యిందాకటినుంచి వాళ్ళు చేసిన పనిని తాను చేయబోతే వాళ్ళ అభ్యంతరమేమిటో సుధాకర్‌కు అర్థం కాలేదు!

కొంతమంది జనంతో యింకాక తన్నులు తిన్న యువకుడు సుధాకర్ పక్షాన గంగంలోకి దిగేడు. వాదనలు ...గొడవలు... అల్లరి.... బూతులు రెండు పక్షాలవారు కలేబడ్డారు కత్తులు తళతళలాడేయి. సినిమా ఆరంభం కాబోతున్నట్టు బెల్లయింది:

సుధాకర్ చేతిలో టిక్కెట్టు అతడిని వెక్కిరిస్తోంది ఎంతో కష్టపడి సంపాదించిన టిక్కెట్టు ఏంచేయాలి?

"బాబూ మీరీగొడవలో తలదూర్చకండి చూస్తే సినిమా చూడండి లేకపోతే టిక్కెట్టిచ్చేసి మీడబ్బు మీరు తీసుకెళ్ళండి మీరు బ్లాక్‌లో అమ్మిన యీటిక్కెట్టు చెల్లదు" హాలు యజమాని లావుపాటి శాస్త్రి దగ్గరికొచ్చి సలహాయిచ్చాడు

బ్లాక్‌కని అమ్మిన టిక్కెట్లన్నీ చెల్లుబాటయిపోయాయి అలాగని అమ్మని టిక్కెట్టు బ్లాక్‌లో చెల్లదు. దాని కొనుగోలు ధర, అమ్మకంధరా, వొక్కటే!

"సినిమా మొదలయింది యింకాసేపు అయితే ఆ టిక్కెట్టు అసలే చెల్లదు తొందరగా తేల్చుకోండి" లావుపాటి శాస్త్రి లోపలికెళ్తున్నాడు

ఆ టిక్కెట్టుకొన్నది తను సినిమా చూడటానికి కాదు భార్యతోపాటు మరో సినిమా చూచేటందుకు ఆ కోరిక ఎలాగూ తీరదు టిక్కెట్ అసలే చెల్లకపోతే చెల్లెలికి గాజులు ఎలా కొనటం! ఆమె కష్టార్జితం పాపం!

"బాబూ అవినీతి కూడా ఈ దేశంలో కొందరి మొనాపలీ అండీ బాబూ మీరెందుకు ఆ బ్లాక్ మార్కెట్ ముఠాల గొడవల్లో ఇరుక్కుంటారు. అటు చూడండి ఆ రెండు ముఠాలవాళ్ళు ఎలా తన్నుకుంటున్నారో అందులో ఎవరు గెలిచినా నీతికీ, న్యాయానికీ సామాన్య ప్రేక్షకుడికి ఏమాత్రం లాభం వుండదు. గెలిచిన ముఠాకు, హాలు యాజమాన్యానికి పోలీసులకి లాభం అంతే!"

సుధాకర్ పెద్దపెద్ద అంగలేసుకుంటూ వెళ్ళి లావుపాటి శాస్త్రిని కలుసుకొన్నాడు టిక్కెట్టు అతనిచేతిలో పెట్టేడు. దాని అసలు ధర చేతిలో పడింది.

"వెంకటేశ్వరావుగారూ ఆ టిక్కెట్టు నాకు.... నాకు ...నాకు నాకివ్వండి"

కొన్ని పదుల చేతులు వెంకటేశ్వరావు అనబడే ఆ లావుపాటి శాస్త్రీ సినిమా హాలు యజమాని వైపు చేతులు చాచి అర్థించాయి

ఆ వొక్కటిక్కెట్టయినా బ్లాక్‌లో కాకుండా అసలుధరకు బహిరంగంగా అమ్ముడవుతుందా! లేక బ్లాకులో కలిసిపోతుందా?

అది చూచి తెల్సుకొనే అదృష్టం సుధాకర్‌కు కలగలేదు

ఎందుకంటే సరిగా ఆ సమయంలోనే, రెండు బ్లాక్ ముఠాల మధ్య తగాదా తీవ్రస్థాయికి చేరుకుంది. ఆ ముఠాలో వొకడు ఈ ముఠాలో వొకడు కత్తిగాయాలు తగిలి రక్తపు మడుగులో పడ్డారు

హాలు యజమాని వెంకటేశ్వరావుతో పాటు ఎక్కడిజనం అక్కడ క్షణంలో మాయమయ్యారు.

సరిగా హిందీ తెలుగు సినిమాల్లో లాగా పోలీస్ పటాలం అప్పుడు దిగింది.

అయితే సినిమాల్లో పోలీసుల రాకతో, దుష్టశిక్షణ, శిష్టరక్షణ జరిగినట్టు చూపిస్తారు కానీ ఇది వాస్తవ జీవితం కదా?

అగచేత పోలీసులు, రక్తపు మడుగులో వున్న రెండు శాల్తీలతోపాటు, షాక్ తిన్నట్టు నిలబడిపోయిన సుధాకర్‌ని పోలీసువేన్ ఎక్కించుకొని తీసుకెళ్ళారు. శుభం!

* * *

అయిదు రూపాయల్తో పాటు ఆత్మాభిమానాన్ని కూడా పోగొట్టుకొని చచ్చీ చెడి, రెండో సినిమా వదిలే సమయానికి పోలీస్ స్టేషన్‌నుంచి బయటపడ్డాడు సుధాకర్.

"మిస్టర్ వన్ మినిట్"

ఆ వ్యక్తిని గుర్తుపట్టేడు సినిమా హాలు వద్ద బ్లాక్‌లో అమ్మకంలో ప్రధాన పాత్ర వహించినవాడు. బహుశా ఆ ముఠా నాయకుడేమో?




## వాపసు

ఒక దిన పత్రికలో ప్రకటన ఇలా వుంది.

'మా ట్యుటోరియల్ కాలేజీ దక్కగా అన్ని భారతీయ భాషలకూ కోచింగ్ ఇస్తుంది. ఒక అభ్యాసం పూర్తయిన తర్వాత మీకు మా కోర్సు ఇష్టంలేకపోతే మీరు మానేయవచ్చు. డబ్బు వాపసు చేస్తాము. కానీ మీరు ఫ్రెంచి భాషలో మాత్రమే అడగాలి'

—ఎ కుమారస్వామి (మంచిర్యాల్)

**Hemson TRANSISTORS**



Built with infinite care & matched components to excel in quality, performance & reliability

ఆంధ్రప్రదేశ్. మహారాష్ట్ర. కర్నాటక, గోవాలలో డీలర్ల వద్ద లభిస్తాయి

ఉత్పత్తిదార్లు హెమ్‌సన్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

4-3-321, బ్యాంక్ వీధి హైదరాబాద్

"సినిమాటిక్కెట్టు ఎలా బ్లాక్‌లో కొని అమ్మాలో ఇవాళ అనుకోకుండానే తెలుసుకొన్నావు కదూ? పాపం నిరుద్యోగిలా వున్నావు మా ముఠాలో చేరి నీ అనుభవంతో తెలివితేటల్తో మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడ గాదూ? జీతం బాగానే ఇస్తా. యునో దిస్ ఈజ్ ఆల్సో ఎ బిజినెస్ వెరీప్రాస్పరింగ్ బిజినెస్ తొందరేం లేదు. ఆలోచించి నీకు అంగీకారమైతేనే నన్ను కలువ్ ఇదిగో చిరునామా

అవును. అవినీతి—వెరీప్రాస్పరింగ్ బిజినెస్ నల్ల వ్యాపారం—అన్ని వ్యాపారాల్లోకి శ్రేష్ఠం నిరుద్యోగుల పాలిటి కల్పతరువులవుతున్నాయీ ఈ బిజినెస్‌లు? యువకుల్లో నిరాశా నిస్పృహల్ని ఎక్స్‌ప్లాయిన్ చేస్తున్నాయా?

ఆ రాత్రి ఆత్మాభిమానాన్ని విసర్జించి జరిగిందంతా లలితకు చెప్పి సలహా అడిగేడు సుధాకర్ ఆమె అంతా వి భయంగా అతడిని కౌగలించుకుంది.

"వద్దండీ. ఆ వూబిలో మీరు దిగవద్దు"

"మరి ధనార్జన .. సినిమాలు, సర్దాలు ..."

ఆమె అతని నోటిని మూసేసింది సున్నితంగా.

"ప్లీజ్. సినిమాకు తీసికెళ్ళమని ఇక ఎప్పుడూ కోరనుగా?" *

ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, టెరీ రూబియాలున్న
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట విజయవాడ-2.


పవిత్ర రుద్రాక్ష
1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబీరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్తి శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును కోరినవారికి ధరలపట్టీ పంపబడును హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి
**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**


సినీ తారలు
శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు 5 రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫొటోల సెట్టు 6 రూ. తెలుగు, హిందీ తారల అడ్రసులు (ఫోను నంబర్లతో సహా) గల పుస్తకం 2 రూ. ఎం.ఓ. చేయండి!
వై. కె. మూర్తి
దాసరివారివీధి, విజయవాడ-2


ELLORA®


నిక్కి 2 బ్యాండుల పోర్టబుల్

మీ కిప్పుడు అద్భుతమైన
40 నమోనాలలో
మీ ఎంపికకై
పాకెట్, పోర్టబుల్ మరియు టేబిల్ సెట్లు
అత్యుత్తమమైన పనితనముతో!


హార్మొని
2 ఇన్ 1 ఐసితో
కూడియున్నది


ఎడ్మిరల్
కేసట్ రికార్డు


ఇంటర్‌కామ్

ఎల్లోరా ట్రాన్సిస్టర్లు, కేసట్ రికార్డులు, ఇంటర్‌కామ్ మరియు స్టీరియోలు

డిస్ట్రిబ్యూటర్స్
యునైటెడ్ ఎంటర్ ప్రైజస్
4-4-341, గిరిజాలేన్, బ్యాంక్ వీధి, హైదరాబాద్-1. ఫోన్: 46235